- శబరిమలలో 10 నుంచి స్పాట్ బుకింగ్‌లు రద్దు
- వీఆర్‌ఏలకు ఎంప్లాయీ ఐడీ కార్డులు
- దేశంలోనే బెస్ట్ పోలీస్‌స్టేషన్‌గా రాజేంద్రనగర్
- 5 నుంచి ఆర్టీసీ అద్దెబస్సు యజమానుల సమ్మె
- టెక్ లేఆఫ్‌లో రెండో స్థానంలో భారత్

..లోపలి పేజీల్లో

మన రాష్ట్రం మన పత్రిక

# నమస్తే తెలంగాణ

PUBLISHED FROM KARIMNAGAR • HYDERABAD • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
NAMASTE TELANGANA
www.ntnews.com /ntdailyonline

బుధవారం WEDNESDAY 3.1.2024 | కరీంనగర్ KARIMNAGAR | పేజీలు: 12+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12+8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 13 ‖ సంచిక (Issue): 189 ‖ వెల (Price) రూ.6.50 | సప్తమి

బుధవారం, సూర్యోదయం: 6-47, సూర్యాస్తమయం: 5-54. శ్రీ శోభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం హేమంత రుతువు మార్గశిర మాసం కృష్ణ పక్షం తిథి: సప్తమి రాత్రి 7-49 వరకు. నక్షత్రం: ఉత్తరఫల్గుణి పగలు 2-45 వరకు. వర్జ్యం: రాత్రి 12-09 నుంచి రాత్రి 1-56 వరకు. రాహుకాలం: పగలు 12-20 నుంచి పగలు 1-43 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-58 నుంచి పగలు 12-42 వరకు. అమృతకాలం: లేదు.



సగం ఆడ.. సగం మగ

## ద్విలింగ విహంగం

- రెండు లక్షణాలున్న అరుదైన పక్షి
- కొలంబియాలో గుర్తించిన శాస్త్రవేత్తలు
- వందేండ్లలో ఇది రెండో ఘటన

*సగం ఆడ-సగం మగ.. రెండు లక్షణాలున్న అరుదైన పక్షిని చూశారా? న్యూజిలాండ్ శాస్త్రవేత్త, యూనివర్సిటీ ఆఫ్ ఒటాగో జంతు శాస్త్రజ్ఞుడు ప్రొఫెసర్ హామీష్ స్పెన్సర్, కొలంబియాలో ఇలాంటి అరుదైన పక్షిని గుర్తించారు. సగం ఆకుపచ్చ, సగం నీలం రంగులతో ఈ పక్షి ఉంటుంది. ఈ పక్షికి ఆడ, మగ రెండు పునరుత్పత్తి అంగాలు ఉన్నాయి. జన్యుపరమైన లోపాలే ఇందుకు కారణమని శాస్త్రవేత్త తెలిపారు.*

- నడిరోడ్డుపై నరకం



ట్రక్కులు, ట్యాంకర్ డ్రైవర్ల సమ్మెతో రవాణా స్తంభించింది. పెట్రోల్ కోసం బంకులకు జనం పోటెత్తారు. కిలోమీటర్ల కొద్దీ ట్రాఫిక్ జామ్‌లతో నగర రోడ్లపై వాహనదారులకు నరకం కనిపించింది. హైదరాబాద్‌లోని బేగంపేటలో రోజంతా కనిపించిన దృశ్యమిది.

# ట్రక్కుల సమ్మె విరమణ

‘హిట్ అండ్ రన్’ నిబంధనలకు వ్యతిరేకంగా మెరుపు సమ్మె

బంకులకు అందని పెట్రోల్.. ఎక్కడికక్కడ ట్రాఫిక్ జామ్


కేంద్రం చర్చలు.. ప్రభుత్వ హామీతో వెనక్కి తగ్గిన డ్రైవర్లు

- **చట్టానికి సవరణల కోసం డ్రైవర్ల డిమాండ్**
- **దేశవ్యాప్త ఆందోళనతో స్తంభించిన రవాణా**
- **ఆలిండియా మోటార్ ట్రాన్స్‌పోర్టు కాంగ్రెస్ ప్రతినిధులతో హోంశాఖ చర్చలు సఫలం**
- **ఆందోళన విరమణకు ఏఐఎంటీసీ పిలుపు**

న్యూఢిల్లీ, జనవరి 2: కేంద్ర ప్రభుత్వం ఇటీవల తీసుకొచ్చిన భారతీయ న్యాయ సంహిత చట్టంలో ‘హిట్ అండ్ రన్ ’ కేసులకు కఠిన శిక్షల ప్రతిపాదనలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా చేపట్టిన సమ్మెను ట్రక్కు డ్రైవర్లు విరమించారు. డ్రైవర్ల ఆందోళనల నేపథ్యంలో ఆలిండియా మోటార్ ట్రాన్స్‌పోర్టు కాంగ్రెస్(ఏఐఎంటీసీ) ప్రతినిధులతో కేంద్ర హోంశాఖ కార్యదర్శి అజయ్‌భల్లా మంగళవారం రాత్రి సమావేశం నిర్వహించారు. చట్టం ఇంకా అమల్లోకి రాలేదని, కొత్త నిబంధనలపై చర్చలు జరిపిన తర్వాతనే అమలు చేస్తామని ప్రభుత్వం హామీ ఇవ్వడంతో సమ్మె ›7వ పేజీలో

# ఎయిర్‌పోర్ట్ మెట్రో లేనట్టే!







## రాయదుర్గం నుంచి డెడికేటెడ్ మెట్రోలైన్ రద్దు

హెచ్‌ఎంఆర్‌ఎల్ సమీక్షలో సీఎం రేవంత్ ఆదేశం

ఎంజీబీఎస్, ఎల్బీనగర్ నుంచి ఎయిర్‌పోర్టు మెట్రో

ఐదు మార్గాల్లో 76 కిలోమీటర్ల అలైన్‌మెంట్

వేగంగా డీపీఆర్ రూపకల్పనకు సీఎం ఆదేశం

హైదరాబాద్ సిటీబ్యూరో ప్రధాన ప్రతినిధి/సిటీ బ్యూరో, జనవరి 2 (నమస్తే తెలంగాణ): రాయదుర్గం-శంషాబాద్ ఎయిర్‌పోర్టు మెట్రో ప్రాజెక్టు అటకెక్కింది. రూ.6,250 కోట్ల అంచనా వ్యయంతో కేసీఆర్ ప్రభుత్వం చేపట్టి, శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్టు (కెప్ట్ ఆన్ హోల్డ్) రేవంత్‌రెడ్డి సర్కారు ప్రకటించింది. రద్దు లేదు.. స్ట్రీమ్ లైన్ అంటూనే ఆ ప్రాజెక్టును పక్కన పెట్టింది. సచివాలయంలో హైదరాబాద్ మెట్రో ప్రాజెక్టు లిమిటెడ్ (హెచ్‌ఎంఆర్‌ఎల్) అధికారులతో మంగళవారం సీఎం రేవంత్‌రెడ్డి మెట్రో విస్తరణ ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించారు. అనంతరం సీఎం కార్యాలయం నుంచి అధికారికంగా వెలువడిన పత్రికా ప్రకటనలో కేసీఆర్ ప్రభుత్వం చేపట్టిన రాయదుర్గం-ఎయిర్‌పోర్టు మెట్రో ప్రాజెక్టును తాత్కాలికంగా నిలిపివేసినట్టు తెలిపారు. పలు విస్తరణ ప్రాజెక్టులతోపాటు పాతబస్తీ నుంచి శంషాబాద్ విమానాశ్రయం వరకు మెట్రో ప్రాజెక్టులపై సమీక్ష నిర్వహించిన సీఎం రేవంత్.. ఐదు మార్గాల్లో 76 కిలోమీటర్ల మేర ప్రాజెక్టులను చేపట్టాలని నిర్ణయించారు. వీటి సాధ్యాసాధ్యాలపై అధ్యయనం నిర్వహించి, ›2వ పేజీలో

**‘మూసీ’ అభివృద్ధి మూడేండ్లలో**

36 నెలల్లో పరీవాహక ప్రాంతాల నవీకరణ

తొలి దశలో 55 కిలోమీటర్లకు ప్రణాళిక

హెచ్‌ఎండీఏ అధికారుల సమీక్షలో రేవంత్ ›3

**‘గృహలక్ష్మి’ నిలిపివేత**

## రోగి నిరాకరిస్తే.. ఐసీయూ వద్దు



తీవ్ర అనారోగ్యం ఉన్నా.. రోగి నిర్ణయానికే ప్రాధాన్యం

బతికే అవకాశం లేనప్పుడు ఐసీయూలో ఉంచడం వృథా

కేంద్రం మార్గదర్శకాలు ›10

## సూది గుచ్చకుండానే షుగర్ పరీక్ష!

చెమటతోనే మధుమేహం నిర్ధారణ

నిమిషంలో గ్లూకోజ్ స్థాయి లెక్కింపు

ఎలక్ట్రోకెమికల్ పరికరాన్ని కనుగొన్న ఉంగుటూరు వాసికి పేటెంట్ హక్కులు ›7

## నేడు గేట్ అడ్మిట్ కార్డులు విడుదల

›7



## సింగరేణి సీఎండీగా బలరాం

అడ్మినిస్ట్రేషన్‌కు శ్రీధర్ బదిలీ

ఉత్తర్వులు జారీచేసిన ప్రభుత్వం

›3

## నేటి నుంచి బీఆర్‌ఎస్ సమావేశాలు

లోక్‌సభ ఎన్నికలకు సన్నద్ధం

నియోజకవర్గాల వారీగా నేతలతో సమావేశం

ఆదిలాబాద్‌తో ప్రారంభం

›2

- రన్‌వేపై మంటల్లో..




*కొత్త సంవత్సరం తొలిరోజే వరుస భూకంపాలతో చిగురుటాకులా వణికిన జపాన్‌లో రెండోరోజు మరో ఘోర ప్రమాదం చోటుచేసుకొన్నది. టోక్యోలోని హనెదా విమానాశ్రయంలో మంగళవారం రాత్రి పౌర విమానం జేఏఎల్-516 రన్‌వేపై దిగే సమయంలో జపాన్ కోస్ట్‌గార్డ్ విమానాన్ని ఢీకొట్టింది. దీంతో రెండు విమానాలు అగ్నికి ఆహుతయ్యాయి. ఈ ప్రమాదంలో కోస్ట్‌గార్డ్ విమానంలో ఐదుగురు మృతిచెందగా, ప్యాసింజర్ ఫ్లయిట్‌లోని 379మంది ప్రయాణికుల్ని ఫైర్ సిబ్బంది రక్షించారు.* ›7

**భయకంపిత జపాన్**

ఒక్క రోజులోనే 155సార్లు భూకంపాలు

భవనాలు నేలమట్టం.. 55 మంది మృతి ›7







మంగళవారం దుబ్బాకలో నిర్వహించిన బీఆర్‌ఎస్ కృతజ్ఞత సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హరీశ్‌రావు

## కాంగ్రెస్, బీజేపీ తోడు దొంగలు

**పార్లమెంట్ ఎన్నికల్లో వాటికి బుద్ధి చెప్పాలి**

**తెలంగాణకు బీఆర్‌ఎస్ పార్టీయే శ్రీరామరక్ష**

**ప్రజా సంక్షేమంపై కాంగ్రెస్‌కు సోయి లేదు** ›2

**రెండు లక్షల రుణమాఫీపై ఊసెత్తని ప్రభుత్వం**

**హామీలను నెరవేర్చిన ఘనత కేసీఆర్ సర్కారుదే**

**దుబ్బాకలో బీఆర్‌ఎస్ కృతజ్ఞత సభలో హరీశ్**

## మెరిట్ లిస్ట్.. మరో టెస్ట్!

1,419 పేజీలతో స్టాఫ్‌నర్స్ మెరిట్ జాబితా

జోన్ల వారీగా జాబితా లేక తీవ్ర అయోమయం

సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు 9,892 మంది ఎంపిక

అవకతవకలు జరిగాయని అభ్యర్థులు ఆందోళన

స్టాఫ్‌నర్స్ పోస్టుల మెరిట్ జాబితా 1,419 పేజీలు! సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం 200 పేజీలతో 9,892 మంది అభ్యర్థుల జాబితా విడుదల చేశారు. ఇందులో హాల్‌టికెట్ తప్ప మరే వివరాలూ లేవు. ఒక అభ్యర్థి తన జోన్‌లో, తన రిజర్వేషన్ క్యాటగిరీలో ఎన్ని మార్కులవారిని పిలిచారో తెలుసుకోవాలంటే 1,419 పేజీల మెరిట్ జాబితాలోని 9,892 హాల్‌టికెట్ నంబర్లను వెతుక్కొని చెక్ చేసుకోవాల్సిందే. ఇది ఎలా సాధ్యమవుతుందని అభ్యర్థులు వాపోతున్నారు. జోన్లు, రిజర్వేషన్ వారీగా ఎన్ని మార్కులు వచ్చినవారిని వెరిఫికేషన్‌కు పిలిచారన్న జాబితాను ఎందుకు విడుదల చేయడం లేదని ప్రశ్నిస్తున్నారు. ›2

